హైదరాబాద్ వార్త







## ఆకట్టుకున్న ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో కంబైన్డ్ గ్రాడ్యేషన్ పరేడ్

హైదరాబాద్, జూన్ 17 ప్రభాతవార్త : దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శనివారం జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. ఈ సందర్భంగా ముర్ము గ్రాడ్యుయేట్స్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్, సిఎస్, డిజిపి పాల్గొన్నారు. మొత్తం 119 ఫ్లైయింగ్ ట్రైనీ, 75 మంది గ్రౌండ్ డ్యూటీ ట్రైనీ క్యాడెట్లు శిక్షణ పూర్తిచేసుకున్నారు. వీరితో పాటు ఎనిమిది మంది ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. అందులో ఇద్దరు వియత్నాం క్యాడెట్లు, ఆరుగురు నేవీ కోస్ట్‌గార్డ్‌కు చెందిన క్యాడెట్లు ఉన్నారు.



ఎయిర్‌ఫోర్స్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన తన కూతురిని అభినందిస్తున్న ఆమె తల్లి

# లక్షరుణం తిప్పలు

- దరఖాస్తులకోసం మీసేవా కేంద్రాల వద్ద క్యూ
- ఆదాయ ధ్రువీకరణ కోసం తహసీల్దార్ ఆఫీసుల చుట్టూ పరుగులు
- మోరాయిస్తున్న సర్వర్లు.. ఆందోళనలో లబ్దిదారులు

**మొరాయిస్తున్న సర్వర్లు**

**ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ దరఖాస్తు దారులను ముప్పుతిప్పలు పెడుతోంది. అర్జీలను స్వీకరించేందుకు బిసి కార్పొరేషన్‌కు సంబంధించిన అధికారిక వెబ్‌సైట్‌ను ప్రారంభించినప్పటికీ దరఖాస్తుల ప్రక్రియ మాత్రం నత్తనడకన నడుస్తోంది. మీసేవా, ఈసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు దారులు చేసేందుకు జనం ఒకేసారి పోటీ పడుతుండటం వల్ల సర్వర్ మొరాయిస్తుందని మీసేవా కేంద్రాల నిర్వాహకులు తెలుపుతున్నారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 20వరకు మాత్రమే గడువు ఉండటంతో ఆలోపు చేస్తామో లేదోనని దరఖాస్తు దారులు ఆందోళన చెందుతున్నారు.**




హైదరాబాద్, జూన్ 17,ప్రభాతవార్త: బిసి కుల వృత్తిదారులు ఆర్థిక చేయూత రూ.లక్ష కోసం పడరానిపాట్లు పడుతున్నారు. ప్రభుత్వం తెలంగాణ దశాబ్ది వేడుకల సందర్భంగా వెనకబడిన వర్గాల కులవృత్తులు, చేతి వృత్తిదారులకు వందశాతం సబ్సిడీ కింద రూ.లక్ష ఆర్థిక రుణసాయం ప్రకటించడంతో అర్హుల్లో ఆశలు రేపాయి. వెనబడిన వర్గాలకు చెందిన 15కులాలకు ఆర్థిక సాయం అందిస్తున్నామని, నాయి బ్రాహ్మణ, రజక, సాగర, ఉప్పర, శాలివాహన, జాసుల, కంసాలి, కమ్మరి, కంచరి, వడ్రంగి, బలిజ, మేదర,వడ్డెర, అరెకటిక, మేరా, ఎంబిసి కులాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. ఈనేపథ్యంలో దరఖాస్తు చేసుకునేందుకు కులం, ఆదాయ, ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా మారడంతో ఉరుకులు పరుగులు ప్రారంభమయ్యాయి. దీంతో మీసేవా కేంద్రాల వద్ద కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకునే జనం తాకిడి పెరిగిపోయింది. ఒకేసారి సర్వర్‌పై భారం పడడంతో చీటికిమాటికి మోరాయిస్తుంది. అర్జీదారులు ఆన్‌లైన్ నమోదు అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయాలకు క్యూ కడుతున్నారు. రెవెన్యూ సిబ్బంది ఇతరత్రా పనుల్లో బిజీగా ఉండటం, మరోవైపు సర్వర్ సాంకేతిక సమస్యలతో ధ్రువీకరణ పత్రాల ఆమోదం మెరాయిస్తుంది. గతవారం రోజుల్లో తహసీల్దార్ ఆఫీసులవద్ద ధ్రువీకరణ పత్రాల కోసం పడి గాపులు కాస్తున్నా.. ఫలితం లేకుండా పోతుంది. సందటల్లో సడేమియా మాదిరిగా బ్రోకర్లు ధ్రువీకరణ పత్రాలు త్వరగా జారీ చేయిస్తామని దరఖాస్తుదారులు వద్ద ఇష్టానుసారంగా అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. అలాగే ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం సవాలక్ష కొర్రీలు తప్పడం లేదు. రూ.లక్షల సహాయం కోసం అర్బన్‌కు చెందిన కుటుంబాలకు వార్షికాదాయం 2లక్షలు మించరాదన్న నిబంధన ఉంది. అలాగే రేషన్‌కార్డు కలిగిన కుటుంబాలకు మాత్రమే ఆదాయ ధ్రువీకరణ పత్రానికి అర్హులు. ఈ నేపథ్యంలో అర్హత ఉన్నా రేషన్‌కార్డు లేనివారు, రేషన్‌కార్డు ఉన్నా ఆదాయ ధ్రువీకరణ పత్రాలు రాక ఇబ్బందులు పడుతున్నారు.

**అధికమొత్తంలో చార్జీలు వసూలు..** మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఇష్టానుసారంగా ఛార్జీలను వసూలు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం కుల, ఆదాయ, ఆర్థిక చేయూత ఇతరత్రా దరఖాస్తు చేసుకునేందుకు రూ.45 ఉంటుంది. ఒకేసారి దరఖాస్తుల తాకిడీ పెరగడంతో ఒక దరఖాస్తుకు రూ.200నుంచి 300వరకు వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా మీసేవా రషీదుపై రూ.45 ఉన్నప్పటికీ వసూళ్లు మాత్రం అధికంగా ఉంటున్నాయని దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న అగ్నివీర్‌లు



ప్రమాణం చేస్తున్న అగ్నివీర్‌లు

అల్వాల్, జూన్ 17 ప్రభాతవార్త: మొదటి బ్యాచ్ అగ్నివీర్‌లు ఆరు నెలలు శిక్షణను పూర్తి చేసుకున్నారు. అగ్నివీర్‌లుగా సైనిక దళాలులో చేరబోతున్న వారు శనివారం ఇఎంఇ సెంటర్‌లో కవాతను నిర్వహించారు. 93 మందికి గౌరవ్ పథకాలను అందించడం ద్వారా దేశ రక్షణ కోసం ఇకపై వారు విధులు నిర్వహించడం జరుగుతుంది. 1 జనవరి 23 రోజు ప్రారంభమైన శిక్షణ 17 జూన్‌తో ముగిసింది. జూనియర్ కమీషన్ ఆఫీసర్‌తో ఇతర ర్యాంకులకు చెందిన వారు ఈ బ్యాచ్‌లో ఉన్నారు. ప్రాథమికం నుంచి అడ్వాన్స్ శిక్షణ వీరు పొందారు. అగ్నివీర్‌లకు దేశంలోని వివిధ విభాగాలులో పోస్టింగ్ ఇస్తారు. మూడు సంవత్సరాలు పని చేసి అనంతరం రక్షణ దళాలులో కొనసాగడానికి ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అంతకు ముందు కవాతును సెంటర్ కమాండెంట్ బ్రిగేడియర్ సురేష్ పర్యవేక్షించారు.

## స్పోర్ట్స్ ఉత్సవ్‌ను ప్రారంభించిన మిథాలీ రాజ్




ఉత్సవ్ ప్రారంభోత్సవంలో మిథాలీ రాజ్

అల్వాల్, జూన్ 17 ప్రభాతవార్త: టీమ్ సాయి స్పోర్ట్స్ ఉత్సవ్‌ను భారతీయ మహిళా జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ శనివారం ప్రారంభించారు. అల్వాల్ యాద్మనగర్‌లోని ఓ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతోంది, భారతీయ జనతాపార్టీ జాతీయ కోశాధికారి పిఎం సాయి ప్రసాద్ పోటీలను నిర్వహిస్తున్నారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో టీమ్ సాయి చేస్తున్న కృషిని మిథాలీ రాజ్ కొనియాడారు. ఆమె స్వయంగా క్రికెట్ ఆడి అభిమానులను ఆనందింప చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు నర్సింహగౌడ్, అనీల్ సింగ్, అజిత్,రవి కిరణ్, రాకేష్, బన్సల్ తదితరులు పాల్గొన్నారు.

## షోరూమ్‌లో భారీ అగ్ని ప్రమాదం

**ఆస్తి నష్టం.. కాలిబూడిదైన వస్త్రాలు, ఫర్నీచర్**



అగ్నికి కాలి బూడిదవుతున్న విడెమ్స్ ఫర్నీచర్ అండ్ సిల్క్స్ షోరూమ్

వనస్థలిపురం, జూన్ 17 ప్రభాతవార్త: విజయవాడ జాతీయ రహదారి వనస్థలిపురం పనామా చౌరస్తా సమీపంలోగల విడెమ్స్ ఫర్నీచర్ అండ్ సిల్క్స్ షోరూమ్‌లో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. భారీ ఎత్తున మంటలు ఎగిసిపడుతుండడంతో జాతీయ రహదారిపై వెళుతున్న వాహన దారులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. మంటలు ఎగిసిపడుతుండడంతో పరిసర ప్రాంతాల కాలనీవాసులు సైతం ఆందోళనకు గురయ్యారు. సమాచారాన్ని అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, విపత్తు బృందాలు అక్కడికి చేరుకుని సుమారు 5 గంటలపాటు మూడు ఫైర్ ఇంజన్స్‌తో ఆర్పివేసారు. దీంతో పరిసర కాలనీల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. షాపు యజమానికి శుక్రవారం రాత్రి 9 గంటలకు షాపులు మూసివేసి వెళ్లారు. సుమారు 10 గంటల సమయంలో విడెం వస్త్ర దుకాణంనుండి ముందుగా మంటలు ఎగిసిపడ్డాయి. మంటలు వ్యాప్తి చెండంతో పక్కనే ఉన్న ఫర్నీచర్ షాపులో ఫర్నీచర్ అగ్నికి కాలి బూడిదైపోయాయి. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. సుమారు 5 కోట్ల వరకు ఆస్తి నష్టం కలిగిందని షోరూంల యజమాని ముక్తేశ్వర్ విలేకరులకు తెలిపారు. షాపు స్థలం కోర్టు వివాదంలో ఉందని, ఎవరికైనా ఉద్దేశ్యకయపూర్వకంగానే చేసి ఉండవచ్చని యజమాని ముక్తేశ్వర్ తెలిపారు. ఇటీవల నగరంలో అగ్ని ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. షోరూంలో సరైన జాగ్రత్తలతు తీసుకోకపోవడంమూలంగానే ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనికి తోడు అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగానే ఉండడంతో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## బక్రీద్ సందర్భంగా పాతబస్తీలో గట్టి పోలీస్ బందోబస్తు



చైతన్య సమావేశంలో ప్రసంగిస్తున్న దక్షిణ మండలం డిసిపి సాయి, చిత్రంలో ఎసిపి రుద్రభాస్కర్

చార్మినార్, జూన్ 17 ప్రభాత వార్త : బక్రీద్ సందర్భంగా హైదరాబాద్ పాతబస్తీలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేయనున్నామని దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య అన్నారు. బక్రీద్ సందర్భంగా కామా టిపుర పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ శనివారం సాయంత్రం ఖురేషీలతో కలిసి నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా డిసిపి సాయి చైతన్య మాట్లాడుతూ బక్రీద్‌ను పురస్కరించుకుని పాతబస్తీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయనున్నామని తెలిపారు.బక్రీద్ రోజున జంతువుల వ్యర్థాలను రహదారులలో పడవేయకుండ ప్లాస్టిక్ కవర్లలో వేయాలని తెలిపారు.ఈ సమావేశంలో చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్,ఫలక్‌నుమా ఏసిపి షేక్ జహంగీర్,మీర్‌చౌక ఏసిపి దామోధర్‌రెడ్డితో పాటు పాతబస్తీకి చెందిన పోలీస్ సిఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో నార్మ్ సేవలు భేష్

**కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్**



భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 17 ప్రభాతవార్త : రాజేంద్రనగర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్)లో నూతనంగా నిర్మిస్తున్న బాలికవ వసతి గృహం,ప్యాకల్టీ భవనం, రైతులు శిక్షణా కేంద్రాలకు శనివారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్,వ్యవసాయ శాఖ సహాయ మంత్రి కైలాస్ చౌదరి,ఐసిఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆమాన్షు పాఠక్‌లతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం పట్ల నార్మ్ చేస్తున్న కృషిని అభినందించారు. నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్‌రావు, జాయింట్ డైరెక్టర్ డాక్టర్.జి,వెంకటేశ్వర్లుతో పాటు పలువురు అధికారులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

### నారాయణరావు సేవలు చిరస్మరణీయం

సైఫాబాద్, జూన్ 17 ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమర యోధుడు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన ప్రముఖ సంఘ సేవకులు పి.వి.నారాయణరావు సేవలు మరువలేనివని పలువురు వక్తలు శనివారం కొనియాడారు.

## నీలోఫర్ దవాఖానాకు రక్తం నిల్వచేసే రిఫ్రిజిరేటర్ విరాళం




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గ్రాండ్ మాస్టార్ ఎ.కె.శర్మ,ఈచిత్రంలో మాస్టర్ పద్మశ్రీ అవార్డు గ్రహీత టిఎన్.మనోహరన్‌లు

గన్‌ఫౌండ్రి, జూన్ 17 ప్రభాతవార్త: మోసోనరీ సెస్‌క్యూ సెంటెనియాల్ 150 వార్షికోత్సవం సందర్భంగా శనివారం పలు సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు గ్రాండ్ మాస్టార్ అనీష్ కుంవార్ శర్మ తెలిపారు. బరాదారిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. నాలుగున్నర లక్షల రూపాయల విలువ చేసే రిఫ్రిజిరేటర్‌ను నిలోఫర్ దవాఖానా అధికారులకు విరాళంగా అందచేసినట్లు తెలిపారు. అదే విధంగా పామెన్ క్యాప్ సంస్థకు దాదాపు లక్ష రూపాయల స్టేషనరీ, ఫర్నీచర్‌ను అందచేయడం జరిగిందని వివరించారు. ఫ్రీ మెసోసరి ద్వారా దేశ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడంతోపాటు రాబోయే చేపట్టేందుకు గాను ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు. శనివారం త్రూఫాన్‌లోని ఇస్లాంపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను, అందచేయడం జరుగుతుందన్నారు. రీజినల్ గ్రాండ్ మాస్టర్ పద్మశ్రీ అవార్డు గ్రహీత టిఎన్ మనోహరణ్ వర్షిపుల్ మాష్టర్ ఐ.రమేష్‌లు మాట్లాడు తూ తమ సేవా సంస్థ సేవా కార్యక్రమాలను అందించేందుకుగాను ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఆల పురుషోత్తంరావు, సత్యంరెడ్డి, ఎస్‌పి.చందు, సురేష్, ఎస్.కె.పండా పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో రచ్చకెక్కిన బిజెపి అంతర్గత కుమ్ములాటలు

**మజీద్‌బండలో రెండు వర్గాల బాహాబాహీ ✪ నాలుగు కార్లు ధ్వంసం**

**గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు**




**శేరిలింగంపల్లి నియోజకవర్గం కమలనాథులు కుమ్ములాటలతో వీధికెక్కారు. ఏకంగా బాహాబాహీకి దిగి ఒకరిపై ఒకరు దాడులకు తెగబడడంతో మజీద్‌బండలో బిజెపి నిర్వహించిన పాదయాత్ర ఉద్రిక్తంగా మారింది. ఈ కుమ్ములాటల్లో ఇరువర్గాలు దాడులు చేసుకోగా, నాలుగు కార్లు ధ్వంసమయ్యాయి. ఈ వివాదంపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఓ వర్గం నాయకులు పిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.**

గచ్చిబౌలి, జూన్ 17 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిజెపి నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి ఎవరికి వారే కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు. నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు రవికుమార్ యాదవ్, గజ్జెల యోగానంద్‌ల ఆధ్వర్యంలో రెండు వర్గాలుగా విడిపోయిన నాయకులు కొన్ని రోజులుగా నియోజకవర్గంలో పాదయాత్రలు నిర్వహిస్తున్నారు. తమ అనుచరులతో కలిసి రవికుమార్‌యాదవ్, యోగానంద్‌లు వేర్వేరుగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జోరుగా పాదయాత్ర చేపడుతుండగా, గతంలో పలుమార్లు ఇరువర్గాల మధ్య వివాదం చెలరేగింది. తాజాగా నియోజకవర్గం బిజెపి నాయకుడు గజ్జెల యోగానంద్ ఆధ్వర్యంలో శుక్రవారం మజీద్‌బండలో పాదయాత్ర చేపట్టారు. శుక్రవారం రాత్రి 7.30 గంటలకు యోగానంద్‌తో పాటు మరికొందరు బిజెపి నాయకులు, కార్యకర్తలు కలిసి మజీద్‌బండ ప్రధాన రహదారి మీద వాహనాలను ఉంచి కాలనీల్లో పాదయాత్రను కొనసాగిస్తున్నారు. అదే సమయంలో రవికుమార్‌యాదవ్ సైతం నియోజకవర్గం పరిధిలోని మరోప్రాంతంలో పాదయాత్ర కొనసాగిస్తున్నారు. కాగా రవికుమార్‌యాదవ్ సొంతగ్రామం మజీద్‌బండ కావడం, ఆయన ఇంటి చుట్టు ప్రక్కల యోగానంద్ పాదయాత్ర చేపడుతుండడంతో స్థానికంగా ఉన్న యువతతో వాగ్వాదం ఏర్పడింది. చిలికిచిలికి గాలివానగా మారిన ఈ వివాదం పరస్పరం దాడులు చేసుకునే వరకు వెళ్లింది. మజీద్‌బండకు చెందిన దాదాపు 15మంది యోగానంద్ పాదయాత్రను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో పాటు రాళ్లు విసరడంతో కార్లు ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. అనంతరం ఈ వివాదంపై యోగానంద్ వర్గానికి చెందిన బిజెపి నాయకురాలు కాంచన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది. యోగానంద్ చేపడుతున్న పాదయాత్రను రవికుమార్ యాదవ్ అనుచరలు ఆదిత్య, అరుణ్‌కుమార్‌లతో పాటు మరికొంతమంది అడ్డుకొని తమ మీద దాడికి దిగడంతో పాటు కార్లను ధ్వంసం చేశారని పిర్యాదు చేశారు. ఈ దాడుల్లో యోగానంద్‌కు చెందిన ఫార్చునర్ కారుతో పాటు బ్రిజా, ఎర్టిగా, స్విఫ్ట్ కార్లు ధ్వంసమయ్యాయని పిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై గచ్చిబౌలి పోలీసులు ఐపిసి సెక్షన్ 341,427, 506,రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## రూ. 40 లక్షల నగలు అపహరణ

**సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఘటన**

కంటోన్మెంట్, జూన్ 17 ప్రభాతవార్త : సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో వందే భారత్ రైలు ఎక్కడానికి వచ్చిన మహిళా ప్రయాణికురాలి బ్యాగులోంచి రూ. 40 లక్షల విలువైన బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. రైల్వే డీఎస్పీ నర్సయ్య కథనం ప్రకారం.. తిరుపతిలో నివాసం ఉండే ప్రవంతి సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తోంది. హైద్రాబాద్ గుండ్ల పోచంపల్లిలో ఓ శుభకార్యాఆనికి వచ్చిన ఆమె తిరిగి వెళ్లేందుకు శనివారం ఉదయం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. ఒకటో నంబర్ ఫ్లాట్ ఫామ్ వద్ద లిఫ్ట్ ఎక్కే సమయంలో తనవద్ద ఉన్న సూట్‌కేసును తెరిచి ఉన్నట్లు గమనించారు. వెంటనే పరిశీలించగా రెండు వజ్రాల ఆభరణాలు, ఇతర ఆభరణాలు చోరీ అయినట్లు గుర్తించి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీటివిలువ రూ. 40 లక్షలు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## త్వరలోనే ఇండ్ల నిర్మాణం కోసం గృహాలక్ష్మీ పథకం

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, జూన్ 17 ప్రభాతవార్త : అన్ని వెళలా ప్రజలకు అన్నివిధాలుగా అండగా ఉంటానని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ భరోసా ఇచ్చారు. శనివారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని రామస్వామి కాంపౌండ్, బర్కలబస్తీలలో ఆయన పర్యటించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు స్థానిక మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడే నివసిస్తున్న మీ అందరికి ఇంటి నిర్మాణం కోసం రూ. 3లక్షలు ఆర్థిక సహాయం అందించే గృహ లక్ష్మీ పథకం వర్తింపజేసి ఇల్లు నిర్మించుకునే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. వారం రోజులలో రెవెన్యూ అధికారులు మీ ఇండ్ల వద్దకు వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. మమ్మల్ని ఖాళీ చేయించి ఈ స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని మంత్రి దృష్టికి స్థానికులు తీసుకురాగా ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, మీరు ఉంటున్న ఇల్లు మీదేనని స్పష్టం చేశారు. స్థానిక కమ్యూనిటీహాల్ కూడా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతకు ముందు గాంధీనగర్‌లోని శ్రీ నాగదేవత ఆలయంలో నిర్వహించిన పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ హేమలత, జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఎంసీ ముకుందరెడ్డి, జలమండలి సీజీఎం ప్రభు, ఈఈ సుదర్శన్, శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మూసాపేట, జూన్ 17, ప్రభాతవార్త : కెపిహెచ్‌బి మెట్రో స్టేషన్ వద్ద ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం నెల్లూరు, గంగపట్నంకు చెందిన కొండూరు జనార్ధన్ రెడ్డి (47) మెట్రో స్టేషన్ వద్ద రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే మృత దేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. కూకట్‌పల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## హిజాబ్‌తో పరీక్షకు అనుమతి నిరాకరణ.. చివరకు అనుమతి

సైదాబాద్, జూన్ 17 ప్రభాతవార్త: హిజాబ్ ధరించి పరీక్ష రాసేందుకు వచ్చిన విధ్యార్థినులను పాఠశాల యాజమాన్యం అనుమతించకపోవడం ఉద్రిక్తతకు దారితీసింది. వివరాలు ఇలా ఉన్నాయి. సంతోష్‌నగర్ చౌరస్తాలోని కెవి రంగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన డిగ్రీ ఉర్దూ మీడియం సప్లిమెంటరీ పరీక్షకు పలువురు విధ్యార్థినులు హిజాబ్ ధరించి వచ్చారు. అయితే హిజాబ్ ధరించిన వారికి పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదని సిబ్బంది చెప్పడంతో విధ్యార్థినులకు, సిబ్బందికి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కాసేపటి తర్వాత విద్యార్థినులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించడంతో పరిస్థితి సద్దుమణిగింది. కాగా హిజాబ్‌తో విధ్యార్థినులను అనుమతించకపోవడంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు.



నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటి ప్రియాంక చౌదరి

## విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ



విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేస్తున్న శ్రీగణేష్

కంటోన్మెంట్, జూన్ 17 ప్రభాతవార్త: విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలతో ఇష్టపడి చదువుకోవాలని, శ్రీగణేష్ ఫౌండేషన్ ప్రతి పేద విద్యార్థికి చేయూతనందిస్తుందని ఫౌండేషన్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీగణేష్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం తిరుమలగిరి సాయి బాబా హాట్స్‌లో పేద విద్యార్థులకు ఫౌండేషన్ తరఫున శనివారం శ్రీగణేష్ ఉచితంగా నోట్‌బుక్స్ అందజేశారు. చదువుకునేందుకు పేద విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తతవతతు బాధ్యతగా చేయూత అందించాలనేదే తన లక్ష్యమన్నారు. గత నాలుగు రోజులుగా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్నామని తెలిపారు. ఈ యేడు 30 వేలకు పైగా పుస్తకాలను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శ్యామ్‌కుమార్, కురుమూర్తి, లక్ష్మీ, రాజు, యాదగిరి ఎర్రయ్య, గౌతమ్, శరత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ ఉత్సవం మత సామరస్యానికి ప్రతీక

**జంపన ప్రతాప్**



ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న జంపన ప్రతాప్

కంటోన్మెంట్, జూన్ 17 ప్రభాతవార్త: న్యూబోయిన్‌పల్లిలోని కృష్ణారెడ్డి కాలనీలోని హజ్రత్ ఇనాయత్ అలీబాబా(ఆర్‌హెచ్) దర్గా ఉర్సు ఉత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ఛాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ హిందు ముస్లింలు కలిసి మెలసి దర్గా ఉర్సు ఉత్సవం జరుపుకోవడం మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల అజయ్, కృష్ణ, బిపిన్ యాదవ్, సాయియాదవ్, వర్షప్రసాద్, ఐలేష్‌యాదవ్, రమేష్, గఫూర్‌బాయ్, చోటు, మౌలా పాల్గొన్నారు.

## దుర్గానగర్‌లో 29 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

హైదరాబాద్, జూన్ 17 ప్రభాతవార్త: గోల్నాక డివిజన్‌లోని దుర్గానగర్‌లో 29 లక్షల రూపాయలతో నూతనంగా వేయనున్న సిసి రోడ్డు పనులకు శనివారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ కలిసి శంకుస్థాపన చేశారు. సిసి రోడ్డు పనులు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోచమ్మ బస్తీలో 8.75 లక్షలతో మంచినీటి పైప్‌లైన్ పనులకు శ్రీకారం



మంచినీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

హైదరాబాద్, జూన్ 17 ప్రభాతవార్త: బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని పోచమ్మ బస్తీలో 8 లక్షల 75 వేల రూపాయలతో నూతనంగా వేయనున్న మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను శనివారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, స్థానిక కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో మంచినీటి పైప్‌లైన్‌లు వేస్తూ నీటి సమస్యను తీరుస్తున్నామని చెప్పారు. ఆదే విధంగా ప్రజలు కోరిన మౌలిక సదుపాయాలను కూడా కల్పిస్తున్నామన్నారు. ఈ మంచినీటి పైప్‌లైన్ పనులు నిర్ణీత సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, బస్తీవాసులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డుల ప్రదానోత్సవం



జ్యోతిప్రకాసనంచేసి సంబరాలను ప్రారంభిస్తున్న దైవజ్ఞశర్మ, స్వప్న, కిషోర్

నాంపల్లి, జూన్ 17 ప్రభాతవార్త : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను జరుపుకొంటున్న శుభ సందర్భంగా సాహితీ కళాసేవాసమితి అద్భుతమైన తెలంగాణ కళాప్రదర్శనలతో వినూత్నమైన సకల కళల సంబరాలు, ఆన్‌లైన్‌లో కవిసమ్మేళాన్ని నిర్వహించడం అభినందనీయమని, సంస్థ కళా సాహిత్య సేవలను అతిథులు కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సాహితీ కళా సేవాసమితి ఆధ్వర్యంలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఉల్లెందుల స్వప్న కిషోర్‌ల నిర్వహణలో నా తెలంగాణ కోటి రతనాలవీణ శీర్షికన సకల కళల సంబరాలు-మాట, పాట, ఆట ప్రదర్శనలు; ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాలకు అతిథులుగా విచ్చేసిన ప్రముఖులు దైవజ్ఞశర్మ, రాంకీ, సత్యనారాయణ, పార్థసారధి, లక్ష్మారెడ్డి, విజయారెడ్డి, కిషోర్, రాహుల్, మణికంఠరావు తదితరులతో కలిసి వివిధ రంగాల్లో విశేష సేవలందించిన పలువురు ప్రముఖులు జాల సత్యనారాయణ, సిహెచ్.పార్థసారధి, డా. అనుస్మృత్‌స్వరూప్, ఆకుల సత్యనారాయణ, రామ్‌రెడ్డి, రుక్మిణి పద్మావతి, విజయరెడ్డి, డా. సంతోషమ్మ, పరమేశ్వర్, శ్యామ్‌యాదవ్, విజయగౌడ్, స్వరూప, శ్రీహిత, అర్జున్, విజయశ్రీ తదితరులను ఘనంగా సత్కరించి ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్‌లో నిర్వహించిన కవితా పోటీల్లో వచ్చిన 60 కవితలకుగాను విజేతలుగా నిలిచిన ముగ్గురి కవుల కవితలను చదివి వినిపించారు.

## ఎస్సీలను తప్పుద్రోవపట్టించే నాయకులు దళితద్రోహిగా మిలిగిపోతారు

**మాలమహానాడు జాతీయాధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ**

నాంపల్లి, జూన్ 17 ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో ప్రస్తుత ప్రభుత్వం మారి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వస్తే మాల సమాజికవర్గానికి చెందిన మల్లు భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి అవుతారని, అలా జరిగితే మాదిగలకు అన్యాయం జరుగుతుందని అవగాహనా రాహిత్యంతో మందకృష్ణ మాట్లాడుతూ ఎస్సీలను తప్పుదోవ పట్టించేందుకు చేస్తున్న విషప్రచారం మానుకోవాలని, లేకపోతే చరిత్రలో దళిత ద్రోహిగా శాశ్వతంగా మిగిలిపోతారని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ హెచ్చరించారు. ఏపి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో అత్యధికశాతం రాజకీయ పదవులు మాదిగ సోదరులు అనుభవిస్తున్నా ఏనాడూ మాలలు వారిపై అనుమానం, అసహనం ప్రదర్శించలేదని, మందకృష్ణ బిజెపి ఏది మాట్లాడితే అదే మాట్లాడుతూ తోటి సోదరుల అభివృద్ధిపై అక్కసు వెళ్లగక్కడం అవివేకమని, ఆయన బిజెపిలోచేరి ఏదైనా పదవి పొందితే మాలమహానాడు హర్షిస్తుంది తప్ప ఆయన రాజకీయ ఉనికిని తాము ప్రశ్నించదలచుకోలేదన్నారు. ఇకనైనా మందకృష్ణ దళితుల రాజకీయ అధికారం కోరుకోవాలి, తప్పుడు ప్రచారం మానుకోవాలని పబ్బతి హితవుపలికారు.

## వార్డు కార్యాలయాలా..? బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాలా?

**టీడీపీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు పి.సాయిబాబా**

ధర్నాచౌక్, జూన్ 17, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రారంభిస్తున్న కార్యాలయాలు వార్డు కార్యాలయాలా లేక బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాలా అని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ప్రశ్నించారు. శనివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ నగర కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు పాలన మరింత చేరువ అనే వంకతో ప్రారంభిస్తున్న వార్డు కార్యాలయాల వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని అన్నారు. ఎన్నికలు వస్తున్న సందర్భంగా ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేయడానికి వార్డు కార్యాలయాల పేరుతో కొత్త నాటకానికి ప్రభుత్వం తెరతీస్తోందని ఆరోపించారు. ఇప్పటికే సర్కిల్ కార్యాలయాలు, జోనల్ కార్యాలయాలు, కేంద్ర కార్యాలయాల ద్వారా కొంత మంది అవినీతి అధికారులతో కుమ్మక్కై బీఆర్ఎస్ నాయకులు దోచుకుంటున్నారని, ఇప్పుడు వార్డు కార్యాలయాల పేరుతో కింద స్థాయి నాయకులకు అవినీతికి అడ్డాగా మార్చే ప్రయత్నాలే ఈ వార్డు పాలనా వ్యవస్థ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, ప్రశాంత్‌యాదవ్, సత్యనారాయణ, యాదగిరి పాల్గొన్నారు.

## ఉత్తమ మున్సిపల్ అవార్డును అందుకున్న మణికొండ చైర్మన్, కమిషనర్

**అభినందించిన మంత్రి కేటీఆర్**



దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శిల్పకళా వేదికలో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఉత్తమ మున్సిపాలిటీ అవార్డును అందుకుంటున్న చైర్మన్ నరేందర్,కమిషనర్ ఫల్గుణ్ కుమార్

నార్సింగి, జూన్ 17 ప్రభాతవార్త : సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ శానిటేషన్ విభాగంలో మణికొండ మున్సిపల్‌కు ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు వరించింది. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శిల్పకళా వేదికపై మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఈ అవార్డును చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, కమీషనర్ ఫల్గుణ్ కుమార్‌లకు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీలో ఇంటింటికి వెళ్లి సేకరించిన చెత్త నుంచి బ్రికెట్స్ తయారు చేయిస్తున్నామని, దాని ద్వారా మున్సిపాలిటీకి ఆదాయంను సమకూరుస్తున్నామన్నారు. అలాగే రోడ్లపై చెత్త వేయకుండా ప్రజలలో అవగాహన పెంచామని, నిత్యం శానిటేషన్ సిబ్బంది రోడ్లన్నింటిని శుభ్రం చేసేలా ప్రత్యేక ప్రణాలికను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. చెత్త నుంచి బ్రికెట్స్ తయారు చేసి ఆదాని సంస్థకు విక్రయిస్తున్నామని తెలిపారు. గతంలోనే ఉత్తమ పర్యావరణ అవార్డును కూడా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అందించిందన్నారు. ఈ అవార్డులు మా బాధ్యతను మరింత పెంచుతున్నాయని తెలిపారు. సిబ్బందికి అప్పగించిన పనులను సవ్యంగా పూర్తి చేస్తుండడం వల్లనే ఈ అవార్డులు వస్తున్నాయని, వారందరికి అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ, ఎమ్మెల్యేలు యాదయ్య, పైలెట్ రోహిత్‌రెడ్డి, బాల్కా సుమన్‌లు పాల్గొన్నారు. మణికొండకు అవార్డులు రావడం పట్ల మున్సిపల్ మేనేజర్ రమేష్, టీపీఓ రాకేష్‌లతో పాటు ఇతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## గాంధీనగర్ డివిజన్‌లో పెండింగ్ పనులకు ఆమోదం తెలపాలి



జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, జూన్ 17 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులకు క్లియరెన్స్ ఇచ్చి చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ జిహెచ్‌ఎంసి జోనల్ కమిషనర్ బండారు శ్రీనివాస్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం జోనల్ కమిషనర్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. డివిజన్‌లో కావాల్సిన పలు అభివృద్ధి పనులపై సమీక్షించిన అనంతరం పనులకు కావాల్సిన నిధులను మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరారు. త్వరలోనే పనులకు ఆమోదం పొందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గాంధీనగర్ డివిజన్‌లో వార్డు కార్యాలయంను ప్రజల అభ్యర్థన మేరకు, తాము చేసిన విజ్ఞప్తి మేరకు చిక్కడపల్లి బాపూనగర్‌లో ఏర్పాటు చేసినందుకు జోనల్ కమిషనర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పూల్‌బాగ్ బస్తీలోని ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు



జలమండలి జిఎం షరీఫ్‌కు సమస్యను విన్నవిస్తున్న మాజీ కార్పొరేటర్ పి. మమత సంతోష్‌గుప్త

గన్‌ఫౌండ్రి, జూన్ 17 ప్రభాతవార్త: గన్‌ఫౌండ్రి డివిజన్ పరిధిలోని పూల్‌బాగ్ బస్తీలోని ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు గన్‌ఫౌండ్రి డివిజన్ మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్ గుప్త అన్నారు. జలమండలి జనరల్ మేనేజర్ షరీఫ్‌ను స్థానిక ప్రజలతో కలిసి వెళ్లి మంచినీరు,మురుగునీటి సమస్యపై ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పూల్‌బాగ్ బస్తీలో పెరుగుతున్న జనాభా అనుగుణంగా మంచినీటి పైపులైన్,మురుగు నీటి పైపు లైన్ పనులను ఆధునీ కరించాలని విన్నవించారు. బిఆర్ఎస్ నాయకులు సురేష్, బాబు పాల్గొన్నారు.

## ఒకటో వార్డును అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలిపాను : తలారి చంద్రశేఖర్



బండ్లగూడ కార్పొరేషన్‌లోని ఒకటో వార్డులో రూ.20.లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్

నార్సింగి, జూన్ 17 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో ఒకటో వార్డును అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలిపానని కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ తెలిపారు. శనివారం విద్యానగర్ వైజంక్షన్ వద్ద రూ.20.లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్ల కాలంలో ఒకటో వార్డులో రూ.7కోట్ల 34.లక్షల 70.వేల అభివృద్ధి పనులు చేయించానని తెలిపారు. సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, మంచినీటి పైప్‌లైన్, స్మశాన వాటికల్లో మౌళిక వసతులు, పార్కులు ఇలా అనేక అభివృద్ధి పనులు చేయించడం జరిగిందన్నారు. ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డిల సహకారంతోనే ఇంత భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేయించగలిగానని, వారందరికి కృతజ్ఞతలు తెలపుతున్నానని వివరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని పూర్తి చేశానని తెలిపారు.

## బిజెపి ఉప్పల్ నియోజక వర్గ ప్రచార కార్యదర్శిగా ఎల్లగోని ప్రకాష్ గౌడ్



సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

నాచారం, జూన్ 17 ప్రభాతవార్త: బిజెపి ఉప్పల్ నియోజక వర్గ ప్రచార కార్యదర్శిగా ఎల్లగోని ప్రకాష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ చేతుల మీదుగా ప్రకాష్‌గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఎన్వీఎస్ఎస్ ఆయనను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ పార్టీకోసం నిరంతరం పనిచేస్తానని చెప్పారు. తన పదవి వచ్చేందుకు సహకరించిన మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, రావుల బాల కృష్ణ గౌడ్, బొంగు రమేష్ గౌడ్, బాలచందర్, అధ్యక్షులు రెడ్డి గారి దవేందర్ రెడ్డి తధితరులకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సింగారం కార్తీక్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఈగ లక్ష్మినారాయణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు, వర్కల రాజేందర్‌గౌడ్, గొరిగే వెంకటేస్ కురుమ, ఆదులకంటి నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

## మెట్రో రైల్‌ల్లో స్థానికులకు ఉద్యోగాలు రాలే

**బరోసా యాత్రలో పరమేశ్వర్ రెడ్డి**



ప్రధాన రోడ్డుపై నిర్వహించిన ర్యాలీలో పరమేశ్వర్ రెడ్డి

నాచారం, జూన్ 17 ప్రభాతవార్త: ఉప్పల్ మెట్రో రైల్‌ల్లో స్థానికులకు ఉద్యోగాలు రాలేదని ఆదిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని కాంగ్రెస్ వస్తే 75 శాతం స్థానికులకు మెట్రో రైల్లో ఉద్యోగాలు వచ్చేలా చూస్తామని కాంగ్రెస్ పార్టీ ఏ..బ్లాక్ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు రఫిక్ ఆద్వర్యంలో రామంతాపూర్‌లో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ భరోసా యాత్రలో పరమేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఉప్పల్ లో కళ్ల ముందే రైలు తిరుగుతుంది. స్థానికులు ఎంతో మంది మెట్రో రైల్ ప్రాజక్టుకు భూములిచ్చినా స్థానికులు ఎవరికి ఆర్టీసీ కాలనీ నుంచి ప్రారంభమైన ర్యాలీ హబ్సిగూడ, ఉప్పల్ ప్రధాన రోడ్డులో కొనసాగింది. నాయకులు మేకల శివారెడ్డి, కంది ఆగిరెడ్డి, కృష్ణారెడ్డి, బోరంపేటర కృష్ణ ముదిరాజ్, గిరిబాబు, చెన్ రెడ్డి, రఘుపతి, సుర్వి మురళీ గౌడ్, గడ్డం లక్ష్మారెడ్డి, లూకాస్, శేఖర్ గౌడ్, సుధాకర్ రెడ్డి,జలీల్ పాశ, శ్రవణ్ రెడ్డి, ఆకారపు అరుణ్, లింగంపల్లి రామకృష్ణ, దేవి రెడ్డి, అమరేశ్వరీ, రఫిక్, ప్రకాష్ రెడ్డి, బాకారం లక్ష్మణ్, కొంపల్లి బాలరాజ్, కాలేరు జై నవీన్ పాల్గొన్నారు.

## బిసి బంధు పథకం అమలు చేయాలి : పాండు యాదవ్ డిమాండ్



నినాదాలు చేస్తున్న వి.పాండుయాదవ్,నందకిషోర్‌యాదవ్‌లు

బేగంబజార్, జూన్ 17ప్రభాతవార్త: రాష్ట్రంలోని బిసిలందరికి బిసి బంధు పథకం వర్తింప చేయాలని గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం అధ్యక్షులు చిట్టబోయిన నంద కిషోర్‌యాదవ్, గొల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాంబాగ్ యాదవ సంఘంలో ఏర్పాటు చేసిన యాదవ కులాలు,సంఘాల సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ జోక్యం చేసుకుని సిఎం కెసిఆర్‌తో యాదవులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించే విధంగా చూడాలన్నారు. ఈనెల 25వ తేది లోపు సిఎం కెసిఆర్ స్పందించి బిసిలకు బిసి పథకం అధికారంగా ప్రకటించక పోతేప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బి.గోపాల్‌యాదవ్,రామారావుయాదవ్, ఎస్.శ్రీనివాస్ యాదవ్,పి.రమేష్‌యాదవ్,పి.రాజు యాదవ్,సత్యం యాదవ్,మురళీయాదవ్,శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తాం: మంత్రి



స్థానికులతో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, జూన్ 17 ప్రభాతవార్త: హైదర్‌బస్తీలోని అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్థానికులకు హామీ ఇచ్చారు. రాంగోపాల్ పేట్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ బస్తీలో శనివారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీసీ రోడ్లు, బోర్‌వెల్స్,డ్రైనేజీ, మంచి నీటి, పార్కు అభివృద్ధి తదితర సమస్యలను ఎదుర్కొంటున్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి వెంటనే సంబంధిత అధికారులతో మా ట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనకు తానెప్పుడూ ముందుంటానని, కాలనీలు, బస్తీలలో ఎవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణగౌడ్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, డీసీ ముకుందరెడ్డి, ఈఈ సుదర్శన్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, డీజీఎం శశాంక్, ఎలక్ట్రికల్ డీఈ భరత్, కాలనీ అధ్యక్షుడు వినయ్, శ్రీనివాస్, బాలాజీ, జగన్, కౌశిక్ తదితరులు ఉన్నారు.

## పేదలకు అండగా నిలిచే పార్టీ టిఆర్ఎస్: ఎమ్మెల్యే మాగంటి



ఎర్రగడ్డలో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ కోసం బోర్‌వెల్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్

యూసుఫ్‌గూడ, జూన్ 17, ప్రభాతవార్త : పేదలకు అండగా నిలిచే పార్టీ టిఆర్ఎస్ పార్టీ అనీ హైదారాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ అన్నారు. శనివారం ఎర్రగడ్డలో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించబోయే స్థలంలో బోర్‌వెల్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలు సంతోషంగా ఉండే విధంగా అన్ని రకాల సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నారన్నారు. నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్‌లో పేదలు ఫంక్షన్‌లు చేసుకునేందుకు అందుబాటులో ఉండే విధంగా మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లను నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఈఈ రాజ్‌కుమార్,డియి రామచంద్రారాజు, కార్పొరేటర్ షాహిన్ బేగం, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ, మాజీ కార్పొరేటర్ మహ్మద్ షరీఫ్, గంటా మల్లేష్, ఎమ్‌డి సర్దార్, బాలకృష్ణ, బాలు, కళ్యాణి, సుధ, ప్రవీణ, బాలమణి, లక్ష్మి, సుజాత, ఉష పాల్గొన్నారు.

## ఆత్మరక్షణ కోసం ప్రతి అమ్మాయి శిక్షణ పొందాలి



అమ్మాయిల ఆత్మరక్షణ కోసం ప్లకార్డులు ప్రదర్శిస్తున్న జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, జూన్ 17 ప్రభాతవార్త: అమ్మాయిలు అన్ని రంగాలలో రాణించడంతోపాటు తమకు తాము రక్షించుకోవడంలో ముందు భాగంలో ఉండాలని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ సూచించారు. ఈ మేరకు శనివారం ముత్యాలబాగ్‌లోని అన్నా సెంట్ పీటర్స్ ప్రభుత్వ హైస్కూల్‌లో షీ టీమ్ ఆధ్వర్యంలో అమ్మాయి లకు ఆత్మరక్షణ కోసం జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

## లాభాల బాటలో తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

**రెండు నెలల్లో అందుబాటులోకి బొటానికల్ నైట్ సఫారీ పార్కు.. చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి**



టిఎస్‌ఎఫ్‌డిసి అభివృద్ధిపై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

గచ్చిబౌలి, జూన్ 17 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు నష్టాల ఊబిలో ఉన్న ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను నేడు లాభాల బాటలోకి తీసుకువచ్చామని తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టిఎస్‌ఎఫ్‌డిసి) చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడలోని బొటానికల్ గార్డెన్‌లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గత సంవత్సర కాలంగా టిఎస్‌ఎఫ్‌డిసి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్‌కు చెందిన అధికారులు, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టిఎస్‌ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై గత సంవత్సర కాలంగా చేపట్టిన అభివృద్ధిపై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం టిఎస్‌ఎఫ్‌డిసి ఎండి చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్న వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గత మూడున్నరేళ్లుగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో టిఎస్‌ఎఫ్‌డిసిని ఎంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు 8లక్షల అప్పుల్లో ఉన్న టిఎస్‌ఎఫ్‌డిసి నేడు 145కోట్ల లాభాల్లోకి చేరుకుందన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తి, నాణ్యమైన ఉత్పత్తి సాధించే విధంగా టిఎస్‌ఎఫ్‌డిసి ముందుకు వెళ్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టిఎస్‌ఎఫ్‌డిసికి 30వేల హెక్టార్ల భూమి అందుబాటులో ఉందని, ఇందులో అత్యధికంగా యూకలిప్టస్ సాగు చేస్తున్నట్లు తెలిపారు. 2022లో టిఎస్‌ఎఫ్‌డిసి ఆధ్వర్యంలో 1.50లక్షల టన్నుల హార్వెస్టింగ్ జరిగిందని, ఈ సంవత్సరం 3లక్షల టన్నులకు హార్వెస్టింగ్ పెరిగిందన్నారు. టిఎస్‌ఎఫ్‌డిసికి ప్రతిష్టాత్మక ఎఫ్ఎస్‌సి సర్టిఫికేట్ లభించిందని, దీని కారణంగా పలు పేపర్ సంస్థలు కార్పొరేషన్ కలపను మంచి ధరకు కొనుగోలు చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో టిఎస్‌ఎఫ్‌డిసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం బిసిలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది

**బిసి జాబితాలోని అన్ని కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలి**

**రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్**



బిఎస్ రాములు రచించిన పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, జూన్ 17 ప్రభాతవార్త: తోమ్మిదేళ్ళ సిఎం కెసిఆర్ పాలనలో బిసిలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో తీవ్రమైన అన్యాయానికి గురైనారని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం పద్మశాలి భవన్‌లో ' బసి బంధు-భవిష్యత్తు కార్యాచరణ' అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. బిసిలలోని కేవలం 14 కులాలకు మాత్రమే ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం నామామాత్రంగా అందించి చేతులు దులుపుకోవాలని ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఈ పథకం కూడా ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చేపట్టిందని, బిసి జాబితాలోని 130 కులాల్లోని 60 లక్షల కుటుంబాలకు లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. బిసి కార్పొరేషన్, బిసి కులాల ఫెడరేషన్‌లు పనిచేయడం లేదని, కార్పొరేషన్, ఫెడరేషన్‌లు నిధులు కేటాయించలేదని బిసి కార్పొరేషన్‌కు 5 లక్షల 77 వేల మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 50 వేల మందికి మాత్రమే రుణాలు ఇచ్చి మిగిలినవారికి మొండి చెయ్యి చూపించిందని ఆయన ధ్వజమెత్తారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఫీజుల రీయంబర్స్‌మెంట్‌ను పూర్తిగా చెల్లించడం లేదని, కొత్త కొత్త భవనాలు నిర్మిస్తున్న ప్రభుత్వం బిసి హాస్టల్స్‌కు కూడా నూతన కూడా నిర్మించకుండా ఉందని ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత బిఎస్ రాములు రచించిన రెండు పుస్తకాలను వారు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ మాజీ సభ్యుడు పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్, వన్నాల శ్రీరాములు, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎన్.బాలమల్లేష్, ఆప్కో మాజీ చైర్మన్ గడ్డం జగన్నాథం, బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిల్లపల్లి అంజీ, వేముల రామకృష్ణ, టిపిసిసి కార్యదర్శి సంగిశెట్టి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

**చేనేత కార్మికులకు అన్యాయం: దాసు సురేష్ ఆందోళన**

ఇదిలా ఉండగా రౌండ్‌టేబుల్ సమావేశం జరుగుతున్న సమయంలో చేనేత సంఘం జాతీయ నాయకుడు దాసు సురేష్ తన కార్యకర్తలతో సమావేశంలోకి ప్రవేశించి పద్మశాలిల సమస్యలపై చర్చించాలని, 400 మంది పద్మశాలిలు చనిపోయారని, చేనేతపై జిఎస్టీ ప్రకటించారని ఆందోళనకు దిగారు. నిర్వాహకులు ఇది అన్ని రాజకీయ పార్టీలతో జరుపుతున్న రౌండ్ టేబుల్ సమావేశమని, పద్మశాలి సంఘ సమావేశంలో తప్పక చర్చిస్తామని హామీ ఇచ్చారు. దీంతో సురేష్ సమావేశంలో పాల్గొని చేనేత కార్మికుల సమస్యలపై ప్రసంగించారు.

# టీఆర్ఎస్ హయాంలో గిరిజనులకు స్వర్ణయుగం : దేవిరెడ్డి



దశాబ్ది ఉత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**హయత్‌నగర్, జూన్ 17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు స్వర్ణ యుగం నడుస్తోందని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం హయత్‌నగర్ డివిజన్ లోని బంజారాకాలనీలో తెలంగాణ గిరిజనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ... పోడు భూములకు పట్టాలను అందించడం, గిరిజనులకు జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచడం వంటి విప్లవాత్మక మార్పులతో గిరిజనుల సమగ్ర వికాసానికి కేసీఆర్ సర్కారు నాంది పలికిందన్నారు. గిరిజనుల ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ వారి జీవన ప్రమాణాలను పెంచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో చర్యలు తీసుకున్నారని తెలిపారు. గిరిజన గ్రామపంచాయతీల నిర్మాణంలో బాగంగా ఒక్కో భవనానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ఏర్పాటు తరువాత కొత్తగా 70 ఎస్టీ గురుకులాలు, 88 ఎస్టీ రెసిడెన్షియల్ కళాశాలలు, 22 ఎస్టీ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో బంజారా భవన్, అదివాసీ భవన్‌ల నిర్మాణం, కొమురంభీం, సేవాలాల్ మహారాజ్ జయంతులు, సమ్మక్క సారక్క జాతరకు ఏర్పాటుకు ప్రభుత్వం నిధులను సమకూరుస్తోందన్నారు. గిరిజనుల సమగ్ర వికాసానికి కేసీఆర్ ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ నభూతోన భవిష్యత్తు అన్న రీతిలో ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని గిరిజనులు ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో హయత్‌నగర్ సర్కిల్ డీసీ మారుతీ దివాకర్, నాయకులు సామ తిరుమల్‌రెడ్డి, చెన్నగోని శ్రీధర్‌గౌడ్, నక్క రవీందర్‌గౌడ్, భాస్కర్‌సాగర్, గుడాల మల్లేష్, స్కైలాబ్ పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో అల్లాడుతున్న సరస్వతీ పుత్రులు

## విద్యార్థులు ఫుల్ - సౌలతులు నిల్ - సొంత భవనం లేక అల్లాడుతున్న డిగ్రీ విద్యార్థులు

## ప్రజాప్రతినిధుల చొరవ లేకపోవడంతో సమస్యలతో కుస్తీ పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ, జూనియర్‌కళాశాల భవనాల దృశ్యం

**నేరెడ్‌మెట్, జూన్ 17 ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపం కారణంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు షిఫ్టింగ్ పద్ధతిలో విద్యనభ్యసిస్తూ ఇబ్బందులకుగురవుతున్న సంఘటన మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని నేరెడ్‌మెట్ వాజ్‌పెయినగర్‌లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థులకే చెందుతుంది. వివరాల్లోకి వెళితే మల్కాజిగిరి సర్కిల్ వినాయకనగర్ డివిజన్ వాజ్‌పెయినగర్ ప్రాంతంలో నాటి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే సాయన్న కృషితో 2004 లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ గ్రూప్‌లతో ఇంటర్మీడియట్ కళాశాలను నిర్వహిస్తున్నారు. అనంతరం 2013లో నాటి కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కృషిచేసి డిగ్రీ కళాశాల ఏర్పాటుకు నాంది పలికారు. జూనియర్ కళాశాల నిర్వహిస్తున్న ప్రాంగణంలోనే ఎమ్మెల్యే నిధులతో ఆరు రూములు నిర్మించి ఇచ్చారు. అయితే ఇంటర్మీడియట్ కళాశాల ఉన్న ప్రాంగణంలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది. రాను రాను విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో అడ్మిషన్లు రావడంతో తరగతి గదులు సరిపోక ఉదయం జూనియర్ కళాశాల నిర్వహిస్తుండగా, మధ్యాహ్నం నుంచి డిగ్రీ కళాశాల నిర్వహిస్తున్నారు.

**మల్కాజిగిరి ప్రజలకు అందుబాటులో ఉన్న జూనియర్, డిగ్రీ కళాశాల....**

మల్కాజిగిరిప్రజలకు అందుబాటులో ఈ కాలేజ్ ఉండడంతో ఎక్కువగా పేద, మధ్యతరగతి ప్రజలు విరివిగా వస్తున్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థులు దాదాపు 1200మంది విద్యార్థులు ఉండగా, జూనియర్ కళాశాల విద్యార్థులు 1100 మంది విద్యార్థులతో వాజ్‌పేయినగర్‌లోని ప్రభుత్వ కాలేజ్ నిర్వహిస్తున్నారు. కనీససౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంటర్ విద్యార్థులు 75శాతం ఉత్తీర్ణత, డిగ్రీ విద్యార్థులు 80శాతం ఉత్తీర్ణతతో ముందుకు కొనసాగుతున్న విద్యా సంస్థ, మరిన్ని సౌకర్యాలందిస్తే నూరు శాతం ఉత్తీర్ణత శాతం తీసుకొస్తామని కళాశాల ప్రిన్సిపాల్ శైలజ పేర్కొన్నారు.

**డిగ్రీ కళాశాలకు టైటిల్ డీడ్ లేక ఇబ్బంది.......**

మల్కాజిగిరి ప్రబుత్వ డిగ్రీ కళాశాలకు టైటిల్ డీడ్ లేక పోవడంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ప్రధానంగా మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం, స్థలం లేక పోవడంతో కేంద్రం ప్రభుత్వం అందించే రుసా నిధులు ఉపయోగించుకోలేనీ పరిస్థితి నెలకొందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, ఉప ప్రిన్సిపల్ రమేష్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బోధించే లెక్చరర్లు సమృద్ధిగా ఉన్నప్పటికీ, ఒకే ఆఫీస్ కార్యాలయంతో సర్దుబాటు చేసుకోవాల్సిన పరిస్తితి నెలకొందని పేర్కొన్నారు. క్రీడా ప్రాంగణం, మూత్రశాలలు, మంచి నీరు, తరగతి గదులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలాన్ని కేటాయించాలని సంబంధిత అధికారులకు పిర్యాదు చేసిన సమస్య అలా నే ఉందని వారు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే డిగ్రీ కళాశాల టైటిల్ డీడ్‌కు కృషి చేసి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరుతున్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం : మల్‌రెడ్డి

## ప్రొటోకాల్ పాటించకపోవడం శోచనీయం - అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి, ఇతర నాయకులు

**తుర్కయంజాల్, జూన్ 17 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నంనియోజకవర్గ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అడ్డంకిగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి మారారని టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లతో కలసి తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఏబిఆర్ కన్వెన్షన్ హాల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులను అడ్డుపెట్టుకొని అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో అధికారులు ప్రొటోకాల్ పాటించలేదని, ఆహ్వాన పత్రికలో కౌన్సిలర్ల పేర్లు చేర్చకపోవడం అవమానకరమన్నారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తుర్కయంజాల్ అభివృద్ధికి ఇప్పటివరకు ఎమ్మెల్యే తన నిధులనుంచి నయాపైసా ఇవ్వలేదన్నారు. మున్సిపాలిటీ ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌ల వల్లే అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామన్నారు. మున్సిపాలిటీలోని కొన్ని వార్డుల్లో హెచ్ఎండీఏ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని, అందులో ఎమ్మెల్యే అందించిన సహకారం ఏమీ లేదన్నారు. ఎమ్మెల్యే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ప్రభుత్వ భూములను హెచ్ఎండీఏకు అప్పగించారని, మున్సిపాలిటీలో ఒక ప్రభుత్వ ఆసుపత్రి లేదన్నారు. మున్సిపల్‌కు సంబంధించిన కార్యాలయం కట్టిస్తామని ఇంతవరకు కట్టించ లేదన్నారు. ప్రభుత్వ కాలేజీ నిర్మాణానికి ప్రభుత్వ భూమి లేకుండా చేశారని మండిపడ్డారు. ఈప్రభుత్వానికి బుద్ధిచెప్పాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు కాకుమాను సునీల్, కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మా మంగమ్మశివకుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు నక్క శివలింగంగౌడ్, కంబాలపల్లి ధన్‌రాజ్, బందారి బాలప్ప, సుజాతా, నాయకులు కాకుమాను చెన్నయ్య, మేతరి దర్శన్, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# చంపాపేటలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక : డిఇ సురేష్

**మలక్‌పేట, జూన్ 17 ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారంకోసం కన్జ్యూమర్ గ్రివెన్సెస్ సమావేశాన్ని ఈ నెల 19వ తేదీ సోమవారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు చంపాపేట విద్యుత్ కార్యాలయంవద్ద నిర్వహించనున్నట్లు చంపాపేట డివిజన్ విద్యుత్ శాఖ డిఇ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా డిఇ సురేష్ మాట్లాడుతూ ఈ సమావేశానికి సిజిఆర్ఎఫ్ చైర్‌పర్సన్, ఫైనాన్స్, టెక్నికల్, ఇండిపెండెంట్ సభ్యులు హాజరవుతారని పేర్కొన్నారు. వినియోగదారులు వారి యొక్క దీర్ఘకాలికంగా విద్యుత్ సమస్యలతోపాటు బిల్లుల్లో హెచ్చుతగ్గుల విషయంపై కూడా ఫిర్యాదు చేసి పరిష్కారం చేసుకోవచ్చన్నారు. చంపాపేట డివిజన్‌పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరి చేరవు : కార్పొరేటర్ శ్రీదేవి..



పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి

**నేరెడ్‌మెట్, జూన్ 17 ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రం ఉంచడం వల్ల ఎటువంటి రోగాలు దరిచేరవని నేరెడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని యాప్రాల్ ఓంశ్రీ బిల్డర్స్, మణిఎన్‌క్లేవ్‌లో నిర్వహించిన కీప్ అప్ అండ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్ని పరిసర ప్రాంతాలను శుభ్రం చేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, నాయకులు గోకుల్, మీనా రవీంద్రన్, మోహన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది..

**నేరెడ్‌మెట్, జూన్ 17 ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం నేరెడ్‌మెట్ పరిధిలో శ్రీయ ఆసుపత్రి, లయన్స్ క్లబ్ గ్రీన్‌ల్యాండ్, కిమ్స్, రాంకీ, రోహిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మౌలాలి ఆర్.టి.ఐసి కాలనీలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక కాలనీలో నివసించే ప్రజలు ఈ వైద్య శిబిరంలో పాల్గొని అన్ని రకాల పరీక్షలు చేసుకోవడం జరిగిందన్నారు. అవసరమైన వారికి మందులను సైతం ఉచితంగా పంపిణీ చేసామన్నారు. సుమారు 1000మంది వరకు ఉచిత మెగా వైద్య శిబిరంలో పరీక్షలు చేసుకున్నారని వైద్యులు శ్రీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గులాబ్ రాణి, లక్ష్మికుమారి, విద్యాభూషణ్, రఘునాథ్‌రెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో ద్వాదశ జ్యోతిర్లింగములకు మాసోత్సవం..

**నేరెడ్‌మెట్, జూన్ 17 ప్రభాతవార్త :** శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శారద నగర్‌లో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమంలో సరస్వతి స్థూప, కోటి పార్థివ లింగ స్థూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మాసోత్సవం సందర్భంగా ఈ నెల 18వ తేదీనా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న వ్యవస్థాపకులు శివ శ్రీ నిర్మల సంధ్య అంబికానాథశర్మ దంపతులు తెలిపారు. మొదటగా కలశస్థాపన, లక్ష్మి గణపతికి అభిషేకం, కోటి పార్థివ లింగపూజ, ఫలరస అభిషేకం, పుష్పార్చన, బిల్వార్చన, గణపతి, నవగ్రహ, రుద్రహోమం, దీపోత్సవం, సామూహిక లలిత సహస్ర నామ పారాయణం, బ్రాహ్మణ దంపతి పూజ అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వరరాజ భారతి వ్యవస్థాపకులు వాగ్దేవు విద్య భారతి వారి శిష్య బృందంచే స్వరార్చన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజలనుండి వచ్చే ఫిర్యాదుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**సైదాబాద్, జూన్ 17 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ సుబ్రమణ్యంనగర్‌లో ఏర్పాటు చేసిన డివిజన్ వార్డు కార్యాలయాన్ని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలనుంచి వచ్చే ఫిర్యాదుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మహ్మద్ వాసిఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌బాల్ క్రీడలో కాంస్య పతకాలు సాధించిన నాగార్జున విధ్యార్థులు



కాంస్య పతక విజేతలను అభినందిస్తున్న ఛైర్మన్ విఠల్‌రెడ్డి

**సైదాబాద్, జూన్ 17 ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్ గాయత్రినగర్ చౌరస్తాలోని నాగార్జున ది నెక్స్ట్ జెన్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు డి.ఆర్యన్ గౌడ్, డి.త్రినయ్‌గౌడ్‌లు సాఫ్ట్‌బాల్ క్రీడలో జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి కాంస్య పతకాలను సాధించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో జరిగిన జాతీయస్థాయి పోటీలలో తెలంగాణా జట్టు తరపున వీరు ప్రాతినిధ్యం వహించగా ఆర్యన్ గౌడ్ జట్టు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. ఈ పోటీలలో తెలంగాణా జట్టు తృతీయ స్థానం పొంది కాంస్య పతకాన్ని సాధించింది. పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల ఛైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో చదువుతో పాటు క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు. విద్యార్థుల అభిరుచిని గుర్తించి వారిని ఆయా రంగాల్లో ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల వైస్ ఛైర్ పర్సన్ జి.రజని విఠల్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కట్టా రవీందర్‌రెడ్డి, సాఫ్ట్‌బాల్ కోచ్ బి.అశోక్ కుమార్, పిఇటి శ్రీనివాస్‌రెడ్డి, ఇంఛార్జిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయం ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీదుర్గ ప్రమాణ స్వీకారం



లక్ష్మీదుర్గను సన్మానిస్తున్న కాలనీవాసులు

**ఎల్.బి.నగర్, జూన్ 17 ప్రభాతవార్త :** దిల్‌సుఖ్‌నగర్ శ్రీ షిరిడీ సాయిబాబా సంస్థాన్ దేవాలయం ప్రధానకార్యదర్శిగా లక్ష్మీనగర్ కాలనీకి చెందిన లక్ష్మీదుర్గ నియామకం అయ్యారు. ప్రధాన కార్యదర్శిగా నియామకమైన సందర్భంగా సాయిబాబా దేవాలయం ఆవరణలో లక్ష్మీదుర్గ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా లక్ష్మీనగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆమెను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్.వాయుకుమార్, ప్రధానకార్యదర్శి మందుల శ్రీధర్‌రాజు, కాలనీ ప్రతినిధులు వై.వెంకటగాంధీ, నిరంజన్‌రెడ్డి, మహేష్ యాదవ్, మురళీకృష్ణ, సురేందర్‌రెడ్డి, చక్రాల వెంకటేష్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

# సాయిబాలాజీ హోమ్స్‌లో సిసి రోడ్డు నిర్మాణం : మేయర్ పారిజాత



కాలనీవాసులతో కలిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, జూన్ 17 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 31వడివిజన్‌లో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను శనివారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలించారు. తన స్వంత డివిజన్ అయిన 31లోని సాయిబాలాజీ హోమ్స్‌లో పర్యటించిన ఆమె అక్కడ జరుగుతున్న సిసి రోడ్డు పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రోడ్డు నిర్మాణ నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కుట్రలో భాగంగానే ఐటీ రైడ్స్ : భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



వివరాలు వెల్లడిస్తున్న పైళ్ల శేఖర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జూన్ 17 ప్రభాతవార్త :** కుట్రలో భాగంగానే గత మూడు రోజులుగా ఐటీ రైడ్స్ నిర్వహించారని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆరోపించారు. నాపై జరుగుతున్న పలు ఆరోపణలు నిజం కాదని తెలిపారు. ఐటీ రైడ్స్ మొదటి రోజే ఒక గంటన్నరలోనే పూర్తి అయ్యాయని, కావాలనే 3 రోజులు కాలయాపన చేశారని పేర్కొన్నారు. తనకు విదేశాలలో మైనింగ్ వ్యాపారాలు ఉన్నాయని చేస్తున్న ఆరోపణలు నిజం కాదన్నారు. తనిఖీలు నిర్వహించిన ఐటీ అధికారులకు నేను పూర్తిగా సహకరించి కావలసిన సమాచారాన్ని అందించామన్నారు. నాపై కక్ష్య సాధింపు చర్యలలో భాగంగా ఈ ఐటీ దాడులు నిర్వహించారని ఆరోపించారు. తాను 1998 నుండి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నానని, నాకు ఎలాంటి మైనింగ్ వ్యాపారాలు లేవన్నారు. ఐటి అధికారులకు అనుకూలమైన సమాచారం రాకపోవడంతో నిరుత్సాహంతో వెనుదిరిగి వెళ్లిపోయారని తెలిపారు. అయితే తనకు ఐటీ అధికారులు నోటీసులు అందజేశారని, విచారణలో భాగంగా ఎప్పుడు పిలుచిన వెళ్ళడానికి తాను సిద్ధం అని అన్నారు.

# నాగోల్‌లో వార్డు కార్యాలయం ప్రారంభం : ఎమ్మెల్సీ మల్లేశం, కార్పొరేటర్ అరుణ



వార్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎగ్గె మల్లేశం, చింతల అరుణ

**ఎల్.బి.నగర్, జూన్ 17 ప్రభాతవార్త :** వార్డు కార్యాలయాల ఏర్పాటుతో ప్రజలకు సత్వరమే సమస్యలు పరిష్కారం అవుతాయని ఎగ్గె మల్లేశం, నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ లలితనగర్ రోడ్ నెంబర్ 1 లో నూతన వార్డ్ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, చింతల అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను సులభంగా, అతివేగంగా పరిష్కరించడానికి, అభివృద్ధి చేసుకోవడానికి అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ సుధాకర్, అధికారులు చంద్రశేఖర్‌రెడ్డి, సుస్మీత, వినోద్‌కుమార్, అలేఖ్య, అర్చన, మానస, మాజీ సర్పంచ్ గోల్కొండ మైసయ్య, నాయకులు చెరుకు ప్రశాంత్‌కుమార్‌గౌడ్, చింతల సురేందర్‌యాదవ్, కొలన్ చంద్రశేఖర్‌ఆజాద్, సతీష్‌యాదవ్ పాల్గొన్నారు.

# తెలంగాణాలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం: లింగాల హరిగౌడ్



హరిగౌడ్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**సైదాబాద్, జూన్ 17 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఓబిసి మోర్చా మీడియా ప్రతినిధి లింగాల హరిగౌడ్‌ను బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరిగౌడ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణాలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబ నియంతృత్వ పోకడలతో రాష్ట్ర ప్రజలు విసిగి పోయి ఉన్నారని అన్నారు. దేశ ప్రజలంతా ప్రధాని నరేంద్రమోడి వైపు చూస్తున్నారని, తెలంగాణాలో బిజెపి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మడిగల లక్ష్మారెడ్డి, వేణుగోపాల్, జీవన్, బాబు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ నిధుల కొరకు దరఖాస్తుల స్వీకరణ : ఎమ్మెల్యే మైనంపల్లి

**నేరెడ్‌మెట్, జూన్ 17 ప్రభాతవార్త :** త్వరలో జరుగనున్న బోనాల పండుగ ఉత్సవాల సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని అమ్మవార్ల దేవాలయల నిర్వాహకులు నిధులు పొందడానికి ఈ నెల 21వ తేదీలోగా ఆనంద్‌బాగ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగ సందర్భంగా గత కొన్నేళ్లుగా నిధులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం కూడా అమ్మవార్ల దేవాలయాల నిర్వాహకులు నిధుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# రూ. 8 లక్షలతో బాక్స్ డ్రైన్ పనులు : ప్రేమ్‌కుమార్

**మల్కాజిగిరి, జూన్ 17 ప్రభాతవార్త :** ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని సత్యరాఘవేంద్రకాలనిలో కొనసాగుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. సుమారు 8 లక్షల రూపాయలతో బాక్స్‌డ్రైన్ పనులు జరుగుతున్నాయన్నారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్యా, ఏఈ శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



పితృ వియోగంలో ఉన్న రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డిని ఆయన స్వగ్రామం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ గ్రామంలో పరామర్శిస్తున్న ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు (సరూర్‌నగర్, ప్రభాతవార్త)

# ఘనంగా పల్లవి మోడల్ స్కూల్ వేడుకలు



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న బ్రిగేడియన్ ఎ.ఎస్ నేగి, ఛైర్మన్ కొమురయ్య

**తార్నాక, జూన్ 17 ప్రభాతవార్త:** విద్యార్థులకు బాల్యంనుంచి చదువుతోపాటు క్రీడలు, వ్యక్తిత్వం, కరుణ దయ వంటి అంశాలపై అవగాహణ కల్పించాలని బ్రిగేడియన్ ఎ.ఎస్.నేగి పేర్కొన్నారు. పల్లవి మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రిగేడియన్ ఎ.ఎస్ నేగి, పల్లవి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ కొమురయ్య పాల్గొని వేడుకలనుప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, ప్రణాళిక ఎంతో ముఖ్యం అన్నారు. అన్ని విధాలుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను వారు అభినందించారు. అదే విదంగా అల్వాల్ పల్లవి మోడల్ స్కూల్లో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నామని చెప్పారు. పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు అనే విషయాలను తాము విశ్వసిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిద సాంస్కృతికి కార్యక్రమల్లో అలరించారు. 10 సంవత్సరాల పాటు స్కూల్లో పనిచేసిన ఉపాధ్యాయులను స్కూల్ యాజమాన్య ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డా. టి.సుధ, ప్రిన్సిపల్ రేణు చక్రవర్తి, స్కూల్ ప్రిన్సిపల్ సునీర్ నగే, వైస్ ప్రిన్సిపల్ విద్యారావు, సూజన్ జాన్, శిరిష్, మాధురి, కిరణ్ సాగర్ తధిరులతో పాటు స్కూల్ విద్యార్థులను ఘనంగా సత్కరించారు.